


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 10 అక్టోబర్ 2025 5 పేజీలు




# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

## - స్థానిక ఎన్నికలకు అడ్డంకి

## - ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా స్టే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. ఈ ఆదేశాలతో స్థానిక ఎన్నికల ప్రక్రియలో అనిశ్చితి నెలకొంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9ను విడుదల చేసింది. ఈ జీవోను సవాలు చేస్తూ పలు పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. వాదనలు విన్న న్యాయస్థానం జీవో అమలుపై తాత్కాలికంగా నిలుపుదల ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ప్రభుత్వం నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం పిటిషనర్లు రెండు వారాల్లో తమ సమాధానాలు సమర్పించాలి. దీంతో విచారణ మొత్తం ఆరు వారాల పాటు వాయిదా పడింది. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై కూడా ఆరు వారాల పాటు స్టే ఇచ్చింది. ఈ వ్యవధిలో ఎన్నికల ప్రక్రియను కొనసాగించరాదని ఎన్నికల సంఘానికి స్పష్టంగా తెలిపింది. దీంతో ఎన్నికల షెడ్యూల్ వాయిదా పడింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తన ప్రణాళికలను పునరాలోచనలోకి తీసుకుంది.



# రోడ్లపై వ్యాపారాలకు చెక్..

సూర్య ఎఫెక్ట్

## - వార్తకు స్పందించిన అధికారులు..

## - సమస్యను వెలుగులోకి తెచ్చిన సూర్య దినపత్రికకు ప్రజల కృతజ్ఞతలు

**సూర్య రాజంపేట**

ఈనెల 8వ తేదీన సూర్య దినపత్రికలో "రోడ్లపై కూంగాయల విక్రయం పట్టించుకోని అధికారులు" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. రోడ్లపై నిర్లక్ష్యంగా సాగుతున్న కూరగాయల వ్యాపారం కారణంగా వాహన రాకపోకలకు ఆటంకం కలుగుతుందని పత్రికలో ప్రస్తావించడంతో, గ్రామ పంచాయతీ (మిగతా 2లో)





సూర్య

08 Oct 2025 - Page 1

రోడ్లపై కూరగాయల విక్రయం..

- వాహన రాకపోకలకు భారీ అవరోధం, స్థానికులు ఆందోళన.
- మార్కెట్ రోడ్, బస్‌స్టాండ్ సమీపంలో రోడ్డు మధ్యలో కూరగాయల విక్రయం..
- రాజంపేట పంచాయతీ, ట్రాఫిక్ అధికారులు విస్మరించడం వల్ల సమస్య..
- వ్యాపారులు రోడ్డు మధ్య అమ్మకం కొనసాగిస్తే పర్యావరణం కలుషితం

సూర్య రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో రోడ్లపై కూరగాయలు విక్రయించడం సర్వసాధారణంగా మారిపోయింది. ముఖ్యంగా మార్కెట్ రోడ్, బస్‌స్టాండ్ సమీపంలో రోజూ సాయంత్రం రోడ్డుపై కూరగాయలు, పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులు వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు (మిగతా 2లో)

# ఏటీసీ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

## - వాటి పనితీరును పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో ఉన్నటువంటి అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్- ఏటీసీను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం సందర్శించి ఏటీసీలో ఉన్నటువంటి అధునాతనమైన మిషన్స్ యొక్క పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. తదనంతరం విద్యార్థులతో ట్రైనింగ్ ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అధునాతనమైన నైపుణ్యాలను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకొని భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాడ్వాయి ఐటిఐ/ఏటీసీ ప్రిన్సిపల్ జి కనకయ్య, ఏటీసీఇన్చార్జి రమేష్, సిబ్బంది వెంకటరమణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలలు, ఏ.టీ.సీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలు, ఐ.టీ.ఐలలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చందూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, అదే ఆవరణలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ముఖ గుర్తింపు విధానం(ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు తీసుకున్నారా అని పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను



తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. డైనింగ్ హాల్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పనులను పూర్తి చేయించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం బోధన్ పట్టణం, నిజామాబాద్ నగరం లలో ప్రభుత్వ ఐ.టీ.ఐ లకు అనుసంధానంగా ప్రభుత్వం నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 18 మండలాలైన బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నవీపేట్, నిజామాబాద్, సిరికొండ జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 177 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మోస్రా, చందూర్, రుద్రూర్ మండల కేంద్రాలలోని ఎం.పి.డి.ఓ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి,



కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలకు సూచించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

## అగ్రవర్ణాల కుట్రతో బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం..

**- జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత**

**సూర్య ఎల్లారెడ్డి**

బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేసారనీ కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ నేత హైదరాబాదు నుండి సాయంత్రం ఎల్లారెడ్డి సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ హైకోర్టు ముందు పాత్రికేయలతో మాట్లాడారు బీసీ రిజర్వేషన్లకు ఎవరు అడ్డుపడుతున్నారో..యావత్తూ తెలంగాణ బీసీలు ఆలోచన చేయాలనీ ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రభుత్వం బీసీలపై చిత్తశుద్ధితో రాష్ట్రంలో ఎంపారికల్ డేటా చేపట్టడం జరిగిందనీ తెలిపారు ఎంపారికల్ డేటా ఉన్నా స్టే విధించి బీసీల నోటికాడ ముద్ద లాగే ప్రయత్నం చేయడం శోషనీయం అని ఆవేదనతో చెందారు 42% రిజర్వేషన్లు బీసీలకు ఇస్తాం ఆ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటపై కట్టుబడి ఉన్నాం...కట్టుబడి ఉంటాం అవనిగంటపదంగా ఉన్నామని ప్రభుత్వం చెప్పింది రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీలతో ఏ విధంగా ముందుకు వెళ్ళాలో చర్చిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు బీసీ బిడ్డలు ఎవరు అధైర్యపడొద్దు బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేవిధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు బిజెపి,బిఆర్ఎస్ బిసి రిజర్వేషన్లకు అనుకూలంగా కేసులో ఇంప్లీడ్ అవ్వాలి....లేకపోతే చరిత్రలో బీసీ ద్రోహులుగా మిగిలిపోతారు అని దుయ్యబట్టారు త్వరలో బీసీల తడాకా ఎంతో చూపిస్తామని బీసీలు తల్చుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆయన వెంట బీసీ జాతీయ ఉపాధ్యక్షులు బుజ్జ సత్యం, బాలయ్య, శ్రీనివాస్ అంజి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.





## నామినేషన్ల కేంద్రాలను .... సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎంపీటీసీల జడ్పిటిసిల ఎన్నిక ల నోటిఫికేషన్ రావడంతో జిల్లాల్లోని నామినేషన్ కేంద్రాలను గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం తాడువాయి మండలంలోని మండల కార్యాలయంలో గల నామినేషన్ కేంద్రాలను వాటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.. ఎన్ని ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి... ఎన్ని సెంటర్లు ఏర్పాటు చేసినారు.. ఏవిధంగా నామినేషన్ లు తీసుకుంటున్నారు అన్న విషయాలను ఎంపీడీవో గారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గరికి వెళ్లి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.. రోజువారీగా చేపట్టే కార్యక్రమాలను అర్వోలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పిటిసి నామినేషన్ కేంద్రాన్ని సైతం పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండ నామినేషన్ వేసే వాళ్ళకి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసినహెల్ప్ డెస్క్ ను పరిశీలించారు ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలో గల ఏటీసీ సెంటర్ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా సెంటర్లో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు మరమ్మత్తులు మరియు రోడ్డు ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపాలని ఎమ్మార్వో ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎమ్మార్వో శ్వేతా, ఎంపీ ఓ సవిత, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దుర్గాప్రసాద్, రామస్వామి రామస్వామి,నర్సింలు, మధు, ఆర్ ఐ హారిక, హనుమద్లు,రాజేశ్వర్, కల్పన,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వ్యాపారాలకు చెక్..

(మొదటి పేజి తరువాయి)

అధికారులు, పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు.తక్షణమే రోడ్లపై కూరగాయలు, పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులను పక్కకు తరలించి, ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా ప్రత్యేక మార్కెట్ ప్రదేశాన్ని కేటాయించారు. అదేవిధంగా, తిరిగి రోడ్లపై వ్యాపారం సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.గ్రామ ప్రజలు, వాహనదారులు ఈ చర్యను స్వాగతిస్తూ, ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన సూర్య దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారం దిశగా అడుగులు వేసిన అధికారులను గ్రామస్థులు ప్రశంసించారు. పత్రికా విలేకరుల సమాజపట్ల ఉన్న బాధ్యతను గుర్తుచేసే ఘటనగా ఈ చర్య నిలిచింది.



## లక్కీ నంబర్ (జీవో 9)కు లాక్ డౌన్..!

**- ఎట్టకేలకు స్థానిక ఎలక్షన్ల పై హైకోర్టు స్టే**

**- జి.ఓ 9 పై 2వారాలపాటు స్టే.**

**సూర్య కామారెడ్డి టౌన్ 21**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా స్థానిక ఎలక్షన్లకు సిద్ధమంటూ ఎలక్షన్ల హడావుడి , షెడ్యూలు ప్రకటన మరియు నోటిఫికేషన్ విడుదల, ఈ కోణంలో జరుగుతున్న సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై హైకోర్టులో పిటిషన్, దీంతో గత రెండు రోజులుగా హైకోర్టులో ప్రభుత్వం తరపున లాయర్లు మరియు బీసీలు 42% బీసీ రిజర్వేషన్ తో ఎన్నికలు జరగాలని కోర్టులో వాదించడం, మరియు పిటిషనర్ తరపున వాదనలు ప్రభుత్వం తరపున వాదనలు గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామములు ఎట్టకేలకు చిట్టచివరికి స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. గత 48 గంటల నుండి టెన్షన్ వాతావరణం లో రాజకీయ పార్టీలు ముఖ్య నేతలు మంత్రులు ఎమ్మెల్యేలు ఎలక్షన్లో పోటీ చేసే నాయకులు రాష్ట్రంలోని అన్ని పార్టీల కార్యకర్తలు గురువారం మధ్యాహ్నం మూడు గంటల 45 నిమిషాలకు ఎలక్షన్లపై జీవో 9 పైన హైకోర్టు స్టే విధించింది , ఒక్కసారి అందరికీ గుండె ఆగినంత పని అయింది. అదేవిధంగా రెండు వారాలలోపు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

## సర్వం సిద్ధం...! అంతలోనే....!!

**సూర్య కామారెడ్డి టౌన్**

ఎన్నికల కోసం ఎలక్షన్ అధికారుల ఆదేశాల మేరకు కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ముందు జాగ్రత్తతో సర్వం సిద్ధం చేశారు ఆపైన ఎలక్షన్ నోటిఫికేషన్ రానే వచ్చింది. ఇంకొక అడుగు ముందుకు వేసి పోలీసు బందోబస్తు రెవెన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ల స్వీకరణ కొరకై ముగ్గు పోయడం ఆఫీసులో కౌంటర్లు సిద్ధం చేయడం తో పాటు నిమగ్నమయ్యారు అంతలోనే మధ్యాహ్నం తర్వాత హైకోర్టు ఎలక్షన్ , జి.ఓ: 9 పై స్టే ఇవ్వడం ఇదంతా చకాచకా జరిగింది, దీనితో జిల్లా నాయకులే కాదు రాష్ట్రంలోని నలుమూలల బీసీ సంఘాల నాయకులు నోటికాడి ముద్ద లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అంతా కారు మబ్బులతో కమ్ముకున్న చీకట్ల లాగా రాష్ట్రం ఉందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మూడు రోజుల ముందుగానే సూర్య దినపత్రిక చెప్పినట్టు గానే పిటీషన్ తో “ఆశావాహుల ఆశలపై నీళ్లు” చల్లినట్లయింది.



# బీసీల గొంతు కోసిన రేవంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

బీసీలను తన ప్రయోజనాల కోసం వాడుకొని జీవో నెంబర్ 9 పనికి రాదు అని చట్టబద్ధత లేదని తెలిసినప్పటికిని బీసీలను మోసం చేయడం సీఎం రేవంత్ రెడ్డి బీసీల గొంతు కోయడమే అని టిఆర్ఎస్ నేత మాజీ ఉప సర్పంచ్ పిట్ల సత్యం అన్నారు. బీసీ రిజర్వేషన్ పై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని హడావుడిగా కేవలం తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రయోగశాలుగా మార్చుకొని వేరే రాష్ట్రంలో ఎన్నికల కొరకు ఆడిన డ్రామా అని అన్నారు. ఒకపక్క జీవోలు ఇచ్చి మరోపక్క తన అనుచర వర్గం ద్వారానే కేసులు వేయించి బీసీలను పిచ్చోళ్లను చేయడం ఎంతవరకు న్యాయమ ని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని భ్రమ కల్పించ డానికి మాత్రమే ఇదంతా నాటకం చేశారని కచ్చితంగా 42 శాతం ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని దుయ్యబట్టారు. డే డెడ్ కేసెట్ కమిషన్ ఎప్పుడు వేశారు



ఎంతమంది సభ్యులు ఉన్నారు రిపోర్టు ఎప్పుడు వచ్చింది కులాల ధర్నా సర్వే ఎందుకు బహిర్గతం చేయట్లేదనేది అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది అన్నారు. ఈ సర్వేను బహిర్గతం చేయకపోవడానికి అంతా రహస్యమైంద అన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం శాసనసభలో అన్ని పార్టీలు మందస్తు తెలిపిన కులగలను ఎందుకు దాచారు అనేది వారి చిత్తశుద్ధికే వదిలేస్తున్నామన్నారు. దొంగచాటుగా చట్టబద్ధం కానీ తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటి చట్టాలు మాకు అవసరం లేదు అని ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ ను అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాలిలో దీపంగా మాదిరి పనిచేస్తుందని అన్ని వర్గాల వారిని సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని అన్నారు.

## బీజేపీ లక్ష్యం ధర్మం, దేశ సేవే. బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ బీజేపీ కార్యాలయం లో గురువారం జరిగిన కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందు తున్నాయి.ధర్మం,దేశ సేవే బీజేపీ లక్ష్యం అని అన్నారు. ప్రపంచం లోనే అత్యధిక ప్రజాదరణ పొంది న నాయకుడిగా నరేంద్ర మోదీ నిలిచా రనిఆయనఅభిప్రాయపడ్డారు.రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు ఎన్నికల్లో బీజేపీ అధికస్థానాలుగెలుచుకుంటుందనే ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను ప్రజ ల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా బాన్సువాడ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన వడ్ల శేఖర్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. నీలం చిన్న రాజులు ఆయనకు పార్టీ కండువా కప్పి సభ్యత్వం కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చీదర్ సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి, హనుమాన్ యాదవ్, హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు సాయిబాబా, దత్తు, సాయిరెడ్డి, లక్ష్మణ్, సురేష్, సంజీవ్, విశ్వనాథ్, విట్టల్, రాజిరెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి

**సూర్య రెంజల్**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించు కోవాలని ఏపిఎం మోహన్ సూచిం చారు. బుధవారం రెంజల్ మండలం లోని బాగేపల్లి, కూనేపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ప్రభు త్వం మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులకు విక్రయి ంచి రైతులు మోసాల బారిన పడవద్దు అని అన్నారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడు రకానికి మద్దతు ధరకు విక్రయించుకుంటే రైతులు లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయ కులు సాయిబాబా గౌడ్, రాజేశ్వర్, మల్లేష్, గ్రామ సమైక్య సభ్యురాలు కళావతి, సావిత్రి, సునీత, ఐకెపి సీసీలు శివకుమార్, భాస్కర్, కృష్ణ, శ్యామల, మహిళా సంఘ సభ్యురాలు, రైతులు తదితరులు ఉన్నారు.

## అజ్మీర్ షరీఫ్ దర్గాలో మహమ్మద్ గౌస్ దువా

**సూర్య బాన్సువాడ రూరల్.**



రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్ దర్గాను గురువారం బాన్సువాడ 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్ దర్శనం చేసుకున్నారు. సూఫీ సర్మత్ సుల్తాన్ ఉల్ హింద్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థన లు (దువా) చేశారు.ఈ సందర్భంగా ఆయన బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అలాగే ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లు ఆయురారోగ్యంతో ఉండాలని కోరుతూ, బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతుల తో,ఆరోగ్యంగా ఉండాలని దువా చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

### - ఉట్నూరు సుభాష్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన ఉట్నూరు సుభాష్ విశ్రాంత ఉద్యోగి గురువారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి పదవి విరమణ పొందారు. ఈయన గతంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యుడిగా 1987 నుండి 1992 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. వేల్పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన నాయకుడు రావటం జరిగిందని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వేల్పూర్ మండల కేంద్రం నుంచి తన అనుచరులతో వెళ్లి హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈయనకు నిజాంబాద్ జిల్లాలో రాజకీయంగా మంచి పట్టు ఉన్న నాయకుడు. ఈ సందర్భంగా పుట్నూర్ సుభాష్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటే విధంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో బాల్కొండ నియోజకవర్గం సునీల్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు తెలంగాణ కో-ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ,స్టేట్ మార్క్ ఫైట్ చైర్మన్ గంగారెడ్డి ,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ హుందాన్, డిసిసిబి చైర్మన్ ఉంటా రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, వేల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ బైరి శ్రీధర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులు అడవాల హనుమండ్లు, నల్ల రాజు, తలారి జాన్ , ఆత్మారాం తదితరులు ఉన్నారు.

## గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యురాలు దివ్య సూచించారు. గురు వారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు నెలవారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మెరుగైన వైద్య పరీక్షల కోసం 102 అంబు లెన్స్ ద్వారా కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి గర్భిణీలను తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి వారి స్వగ్రామాలకు ఉచితంగా తరలించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అం దుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఫార్మసిస్ట్ స్వామి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వేల్పూర్ లో కాన్షిరాం 19 వ వర్ధంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజ న సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త పోరాట యోధుడు దాదా సాహెబ్ కాన్షీరామ్ 19 వ వర్ధంతిని నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జయ ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో సబ్బండ కులాల బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించిన గొప్ప పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరాం పోరాటం త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జే ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, కార్యవర్గ సభ్యులు లింగన్న, మల్లయ్య, గౌతం, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి,బిఆర్ఎస్ లు బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నారు

**సూర్య- బిక్కనూర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేస్తే, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఏకమై బిసి రిజర్వేషన్‌లను కోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమ య్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నీల ఆంజనేయులు, మహిపాల్ రెడ్డి, తాటిపాముల విజయ్ గౌడ్, కోటాను స్వామి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని గుండారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ హాజీ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి జాజాల సురేందర్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్, సీనియర్ నాయకులు లింగాల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సాగర్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. హాజీ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీకే తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు.

## మానసిక ఒత్తిడి పై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం పడగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మానసి క ఒత్తిడిని జయించడం ఎలా అనే విషయాన్ని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని ఎలా తట్టుకోవా లో అనే విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి నారాయణ గౌడ్, కోశాధికారి విజయనంద్, సీనియర్ సభ్యులు వెంకట్రాంరెడ్డి,ప్రధానోపాధ్యాయులు రామ్ చందర్, ఉపాధ్యాయులు జలంధర్ ,ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అవగాహన

**సూర్య బోధన్**




రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచిత వ్యక్తులకు ఎటువంటి బ్యాంకు డేటా ఇవ్వకూడ దని, డిజిటల్ అరెస్టులు లేవని, సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్ గానీ, ఎవిధంగా గానీ సోషల్ మీడియాని ఉపయోగించుకొని మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. ఎవరైనా అపరిచితులు మీకు ఫోన్ చేస్తే వెంటనే మీ లోకల్ పోలీస్ వారిని సంప్రదించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రెటరీ రవికిరణ్, బోధన్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీనివాస్, సురేస్, శృతి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజున టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రోజున కే శివకుమార్ ఎన్నికల అధికారిగా కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.. టీఎన్జీవో కేంద్ర సంఘం ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ఏర్పాటుకు



ఎన్నికలను నిర్వహించడం జరిగినది.. ఇటు ఎన్నికలలో భాగంగా అన్ని పదవులకు ఒకటి చొప్పున మాత్రమే నామినేషన్ వచ్చినందున ఎన్నికల అధికారి టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు కే శివకుమార్ అన్ని పదవులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించడం జరిగినది..కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ నూతన అధ్యక్షులుగా సాయి కృష్ణ..కార్యదర్శిగా నవిత, కోశాధికారిగా బి. నరేందర్ మరియు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనారు..ఈ కార్యక్రమంలో..ఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి..కార్యదర్శి ఎం నాగరాజు...జిల్లా సహాధ్యక్షులు ఎం చక్రధర్.కోశాధికారి ఎం దేవరాజు, టిఎన్జీవోస్ కేంద్ర సంఘం EC మెంబర్ కె శివకుమార్ కామారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**సూర్య బోధన్**




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. బోధన్ మండల పరిధిలో 11 ఎంపీటీసీ, 1 జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయగా, ఒకటి జడ్పీటీసీకి, మిగిలిన మూడు ఎంపీటీసీలకు కేటాయించారు. అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో నామినేషన్ దాఖలు చేయాలని రిటర్నింగ్ అధికారులు సూచించారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనను నివారించేందుకు నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలులోకి తేవడంతో పాటు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బోధన్ నియోజకవర్గంలో మొత్తం 56 ఎంపీటీసీ, 5 జడ్పీటీసీ స్థానాలున్నాయి. ఎన్నికల నగారా మోగడంతో గ్రామీణ రాజకీయాల్లో ఉత్సాహం నెలకొనగా, ప్రతి పార్టీ నేతలు పోటీ ప్రణాళికలు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా జడ్పీటిసికి ఆర్వో మున్ని నాయక్, ఏఆర్వో కె. గాయత్రి, ఎంపీడీవో మధుకర్, ఎంపీటీసీ కి ఆర్వో జగదీష్, అమ్రిన్ కౌసర్, ఖమర్ ఫిర్దౌస్, ఏఆర్వో లు సుధారాణి, హేమలత, స్వప్న కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాలనీ అభివృద్ధి కొరకై కలిసికట్టుగా

**సూర్య కామారెడ్డి టౌన్**



గురువారం రోజున పట్టణంలోని అశోక్ నగర్ పంచాయితీ రాజ్ ఆఫీసు దగ్గరలో ఉన్నటువంటి పార్వతీపుత్ర పరివార్ నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధి కొరకై ఏర్పాటు చేసుకున్నారు. కలిసికట్టుగా కాలనీ అభివృద్ధి కొరకై నూతన కమిటీ అధ్యక్షుడిగా హరి బిల్డర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మెరుగు రాజును, క్యాషియర్ గా కాశీనాధము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ గౌడ్ గంజి సతీష్ భరత్ భూపాల్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ చాట్ల జనార్ధన్ దత్తాద్రి రామచంద్రం గౌడ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు విక్రయించి మోసపోవద్దు

**సూర్య రెంజల్**



రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసాల బారిన పడవద్దని ఐకెపి ఎపిఎం మోహన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని దూపల్లి, దండిగుట్ట గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులకు విక్రయించి రైతులు మోసాల బారిన పడవద్దు అని అన్నారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడు రకానికి మద్దతు ధరకు విక్రయించుకుంటే రైతులు లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు కృష్ణ, భాస్కర్, శివకుమార్, శ్యామల, మహిళా సమైక్య సభ్యురాలు దేవ గంగామని, మమత, సూర్య కుమారి, నాగమణి, సుచరిత, మహిళా సమైక్య సభ్యురాలు రైతులు తదితరులు ఉన్నారు.

## మద్యం దుకాణాలకు ఇప్పటివరకు 71 దరఖాస్తులు వచ్చాయి

**- జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ రోజు వరకు అనగా 9వ తేదీ వరకు మద్యం 9వ తేదీ వరకుషాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (71) దరఖాస్తులు రావడం జరిగింది. కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 18దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 10దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 04దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 16దరఖాస్తులు వచ్చాయి.బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 23దరఖాస్తులు వచ్చాయి.ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 71దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండవ శనివారం అనగా ఈ నెల 11వ తేదీన కూడా యధావిధిగా దరఖాస్తులు తీసుకొన బడుతాయి . మరియు ఒకరు ఎన్ని అయినా అప్లికేషన్స్ వేసుకొనవచ్చును అలాగే ఎక్కడైనా వేసుకొనవచును . ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలాగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తూ సిండికేట్ లు గా ఏర్పడి తే కఠిన చర్యలు తీసుకొన బడుతాయి .ఇటువంటి వారి పై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## కాన్సీరామ్ వర్ధంతి ఘనంగా

**సూర్య బాన్సువాడ రూరల్**



మాన్యశ్రీ కాన్సీరామ్ వర్ధంతి సందర్భంగా గురువారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకు లు కాన్సీరామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యత కోసం జీవితాంతం పోరాడిన మహానేత కాన్సీరా మ్ ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాధికా రాన్ని సాధించి చరిత్ర సృష్టించారన్నారు.భారతదేశ వ్యాప్తంగా బహుజన రాజ్యం రావాల ని ఆకాంక్షించిన తొలి మహానేత అని పేర్కొన్నా రు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు,దేశా యిపేట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్, మాల మహానాడు నాయకులు వాగ్మారే మారుతీ (ఆర్టీసీ), దుర్కి సక్కి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూద గృహంపై పోలీసుల దాడి

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో జగన్నాథం సతీష్ ఇంట్లో పేకాట నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురుని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.23, 400 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అశోక్ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## బస్ భవన్ ముట్టడికి యత్నించిన బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచడాన్ని నిరసిస్తూ గురువారం బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చలో బస్ భవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతారని ఉద్దేశంతో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకు లను గురువారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచిందని, పెంచిన బస్ చార్జీలను తగ్గించేంతవరకు పోలీసుల తో అడ్డుకున్న తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ పట్టణ సర్పంచ్ తునికి వేణు, పార్టీ సీనియర్ నాయకుడు కందడి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు

## విద్యార్థులు పోటీతాత్వాన్ని అలావార్చుకోవాలి

**- యం ఈ ఓ సాయిరెడ్డి**

**సూర్య ఇందూర్**




విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని నిజామాబాదు మండల విద్యా శాఖ అధికారి ఎం.సాయరెడ్డి ఉద్బోదించారు.నిజామాబాదు నగరంలోని కస్బాగల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహి ంచి బహుమతులు ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఎంఈఓ సాయరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా కష్టపడి చదవాలని సూచించారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి,పి.రాఘవేందర్,కోశాధికారి అంకం రాజేందర్, పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్,ప్రోగ్రాం చైర్మెన్ యెండల ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు బి.సుజాత అస్మా జరీన్ తదితరులు పాల్గొన్నారు

## అంగడిలో బండ్లు కొనేవారు జాగ్రత్త !

**- వెహికల్ కొనేముందు పత్రాలు సరిగా చేసుకోగలరు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా చర్చి కాంపౌండ్ ఆవరణలో బండ్ల అంగడి జరుగుతున్నది. కామారెడ్డి ట్రాఫిక్ ఎస్సై మహేష్ అంగడిని సందర్శించి ప్రతి వెహికల్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు. మరియు ఓనర్ షిప్ ని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా కొనుగోలు దారులకు వెహికల్ కొనే ముందు ఆర్ సి మరియు వెహికల్ కి సంబంధి ంచిన అన్ని పత్రాలను చూసుకొని తర్వాత మాత్రమే వెహికల్ కొనవాల్సిం దిగా అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమలో ట్రాఫిక్ ఎస్ ఐ మహేశ్. మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు గోపాల్ పేట్ విద్యార్థుల ఎంపిక

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నేటి నుండి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు సబాత్ కృష్ణ తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అర్చన, నందిని, సాకేత్, మనోహర్ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ లో శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరిగే నెట్ బాల్ క్రీడాపోటీలకు గోపాల్ పేట్ ఉన్నత పాఠశాల నుండి వెళ్లినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

